# పారిశుధ్యం, నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి,సారించాలి





జెడ్పి సీఈవో నరేందర్

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**

జిల్లాలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు ఎల్ నినో పరిస్థితులకు అనుగుణంగా నీటి నిల్వలు, నిర్మాణాలపై గ్రామస్థాయిలో ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలని పెద్దపల్లి జిల్లా పరిషత్ సీఈవో ( డిపిఓ ) నరేందర్ ఎంపీడీవోలను ఆదేశించారు. శనివారం పెద్దపల్లి కలెక్టరేట్‌లోని జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) కార్యాలయంలో పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఈవో నరేందర్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావాలను తట్టుకునేలా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు, బోర్ వెల్స్ దగ్గర నీటి నిలువ, ఫామ్ పాండ్స్ (పంట కుంటలు) నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. భూగర్భ జలాల పెంపునకు ఇవి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని, వాటి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాకాల ప్రభావం దృష్ట్యా గ్రామాల్లో ఎక్కడికక్కడ మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని, నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల శుభ్రతపై రాజీ పడకూడదని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈవో సంజీవరావు అడిషనల్ డీఆర్‌డీఓ మల్లేశం, స్వచ్ఛభారత్ డీపీఎం రాఘవులు జిల్లాలోని పలు మండలాల ఎంపీడీవోలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నాగన్న మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

తిలక్‌నగర్‌లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సంతాప సభ

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**



అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న మరణం విప్లవోద్యమానికి, కళారంగానికి తీరని లోటని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కృష్ణ పేర్కొన్నారు. ఈ నెల 3న అనారోగ్యంతో మృతి చెందిన నాగన్నకు నివాళులర్పిస్తూ శనివారం గోదావరిఖని తిలక్‌నగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితుడైన నాగన్న ఆట, పాటల ద్వారా రైతులు, కూలీలు, కార్మికులను చైతన్యపరచడంలో విశేష పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా తన కళారూపాలతో ప్రజలను ఐక్యం చేసి ఉద్యమానికి బలాన్ని చేకూర్చారని కొనియాడారు. నాగన్న ఆశయాలను పార్టీ శ్రేణులు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కోశాధికారి జి. రామన్న మాట్లాడుతూ, నాగన్న మరణం విప్లవోద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఎం. రామస్వామి, సీహెచ్. ఐలయ్య, ఎండీ. కాసిం, రాయపోషం, సీహెచ్. ప్రశాంత్, నరసయ్య, ముత్తన్న, రమేష్, బి. రామ్‌చందర్ తదితరులు పాల్గొని నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఎండోమెంట్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ రాధారెడ్డికి ఘన సన్మానం

బీజేపీ నేతల అభినందనలు.. దేవాలయాల అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్ష

**అగ్ని ధార న్యూస్ కొత్తకోట వనపర్తి జిల్లా :**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ (ధార్మిక) సెల్ వనపర్తి జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి చింతలపల్లి రాధారెడ్డికి శనివారం పలువురు బీజేపీ నాయకులు ఘనంగా అభినందనలు తెలిపారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ రాష్ట్ర నాయకత్వం రాధారెడ్డిపై ఉంచిన నమ్మకాన్ని ఆమె సమర్థవంతంగా నిలబెట్టుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వనపర్తి జిల్లాలోని దేవాలయాలు, ధార్మిక సంస్థలు, పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ఆమె విశేషంగా కృషి చేసి ఎండోమెంట్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి రాధారెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేస్తూ ధార్మిక రంగ అభివృద్ధికి తన వంతు సేవ అందిస్తానని తెలిపారు. రాధారెడ్డిని సన్మానించిన వారిలో శ్రీమతి సత్యం సాగర్, కొత్తకోట 7వ వార్డు కౌన్సిలర్, రాములు యాదవ్ (న్యాయవాది), నవీన్ కుమార్ రెడ్డి (మాజీ కౌన్సిలర్), నరేందర్ గౌడ్ (టౌన్ బీజేపీ అధ్యక్షుడు), శ్రీనివాస్ రెడ్డి (కొత్తకోట మండల బీజేపీ కన్వీనర్), భరత్ భూషణ్ (మాజీ కౌన్సిలర్), రాఘవేందర్ గౌడ్, రాజారాం, అమరేందర్ రెడ్డి, రాఘవేందర్,శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కవిత, కొత్తకోట మండలబిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తలకొండపల్లి మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మెరిగే. భారతమ్మ గోపాల్ అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తనను ఆదరించి అభిమానించి గెలిపించినందుకు మీ రుణాన్ని అభివృద్ధి పనులతో తీర్చుకుంటానని ఆయన పేర్కొన్నారు.చౌదర్‌పల్లికి 12 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 11 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని ఎక్కడ ఏ గ్రామంలో పర్యటిస్తున్న ప్రతిచోటా మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు ఇల్లు కావాలని పెద్ద ఎత్తున కోరుతున్నారని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు ఇప్పటికే తొలి విడత పూర్తయింది ప్రస్తుతం రెండో విడత కొనసాగుతోందని, వచ్చే ఏడాది మూడో విడత కూడా అమలు చేస్తామని వెల్లడించారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, ఎమ్మెల్యే బిఆర్ఎస్ పై తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు.అధికారులు పార్టీలకతీతంగా అర్హులను గుర్తించి ఇండ్లు మంజూరులో పారదర్శకంగా వ్యవహరించాలని ఎంపీడీవోకు సూచించారు. గ్రామాల్లో ఇంకా రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రజలు ఎదురుచూడాల్సి రావడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని, భవిష్యత్తులో చేయి చాచే పరిస్థితి రాకుండా విద్యే ఆయుధమని సూచించారు. తలకొండపల్లి మండలంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నామని, అన్ని వర్గాల పిల్లలు కలిసి చదివేలా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం కులాల పేరుతో విద్యార్థులను విభజించిందని విమర్శించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేశామని, ప్రజలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ఏ ఒక్కరు కూడా నాకు సిసి రోడ్లు కావాలని అడగడానికి వినతి పత్రాలు ఇవ్వకుండా చేస్తానని సభాముఖంగా ఎమ్మెల్యే మరో అడుగు ముందుకేసి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ యాటా గీతా నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, సర్పంచులు రామలక్ష్మణ్, రమేష్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు యాదయ్య, రమేష్, అంబాజీ, ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా, వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అజీజ్,శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు భగవాన్ రెడ్డి, తడిసిన ప్రదీప్ రెడ్డి , నరసింహారెడ్డి, రేణు రెడ్డి, రవీంద్ర నాయక్, శ్రీశైలం, పవన్ వాల్మీకి, కాకి కృష్ణ, చెన్నకేశవులు, హరీష్, రఘుపతి రెడ్డి, జ్యోతి, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాలు పరిశీలించిన సర్పంచ్



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో ఎనుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను సర్పంచ్ ఎస్ గాయత్రీ దేవి పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఎల్ఓ లు బిఎల్ఏల నుంచి పారాల సేకరణ పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు అర్హులైన ప్రతి ఓటర్ పేరు జాబితా నుండి తొలగిపోకుండా అనర్హుల పేర్లు చేర్చకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ప్రతి ఒక్కరూ గడువులోపు ఇనుమరేషన్ ఫారాలు సమర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భార్గవ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్యామ్, బిఎల్ ఓ లు భార్గవి, మణెమ్మ, మౌనిక, అంగన్వాడీ టీచర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు

## అనంతసాగర్ లో ప్రి ప్రైమరీ పాఠశాల ప్రారంభం



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ అనంతసాగర్ గ్రామంలో ప్రీ-ప్రైమరీ పాఠశాల ప్రారంభం జగదేవపూర్ మండలం, అనంతసాగర్ గ్రామంలో నేడు ప్రీ-ప్రైమరీ పాఠశాలను గ్రామ సర్పంచ్ క్యాసారం కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ క్యాసారం కుమార్ ప్రధాన ఉపాధ్యాయులు రాములు మాట్లాడుతూ, చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రీ-ప్రైమరీ విద్య కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడం, వారి మేధో వికాసానికి బలమైన పునాది వేయడం ఈ పాఠశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు ఉత్తమ విద్య, మంచి సంస్కారం అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.....



**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం ను వారి కుటుంబ సభ్యులను పరమార్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం ను వారి కుటుంబ సభ్యులను కమాన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీంనగర్ జిల్లా మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలేటి మారుతి మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ పమర్శించారు ఇటీవల చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య పరమపదించారు ముత్తారం మండలం కేశంపల్లిలో స్వగృహ నికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## మాజీ మంత్రి కెటిఆర్ నీ కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**




హైదరాబాదులోని సరూర్ నగర్ లో నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉద్యోగాల మద్దతుకై నిర్వహించిన యువ సంగ్రామ సదస్సు కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

# వాక్సెన్ యూనివర్సిటీ నుంచి బీబీఏ పట్టా పొందిన మట్ట సతీష్

**తల్లిదండ్రులు మట్ట యాదమ్మ, వెంకటయ్య గౌడ్ నీ అభినందించిన విశ్వవిద్యాలయ అధ్యాపకులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ దంపతుల కుమారుడు మట్ట సతీష్ గౌడ్ వాక్సెన్ విశ్వ విద్యాలయంలో బీబీఏ (బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) కోర్సును విజయవంతంగా పూర్తి చేసి పట్టా పొందారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న జేఆర్‌సీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే--2026 వేడుకల్లో ఆయనకు డిగ్రీ సర్టిఫికెట్‌ను ఘనంగా అందజేశారు. ఉన్నత విద్యలో మరో మైలురాయిని అధిగమించిన మట్ట సతీష్ గౌడ్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ విజయం సాధించడంలో తన తల్లిదండ్రులు, అధ్యాపకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందించిన ప్రోత్సాహం, సహకారం ఎంతో కీలకమైందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఉపయోగపడేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మట్ట సతీష్ గౌడ్ బీబీఏ పట్టా పొందిన సందర్భంగా వెల్దండ గ్రామ ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## దళిత సంక్షేమ పథకాల అమలుపై విచారణ జరపాలి

**ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ వినతి**

అగ్నిధార న్యూస్,( రామగుండం):



జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల పంపిణీ, దళితబంధు, అంబేద్కర్ అభయహస్తం, కులాంతర వివాహ ప్రోత్సాహకాల అమలులో చోటుచేసుకున్న లోపాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కోరారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సమీక్ష సమావేశంలో కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య, సభ్యులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 2018-19, 2020-21 సంవత్సరాలకు సంబంధించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు అర్హులైన లబ్ధిదారుల ఇంటర్వ్యూలు నిర్వహించి, నిధులు మంజూరైనప్పటికీ సుమారు 1,600 మంది పేర్లను ఆన్‌లైన్ నుంచి తొలగించారని ఆరోపించారు. ఇందుకు గల కారణాలను ఇప్పటివరకు వెల్లడించలేదని అన్నారు. దళితబంధు పథకంలో పెండింగ్‌లో ఉన్న 16 యూనిట్లను ఇప్పటికీ మంజూరు చేయలేదని, ఎన్నికల సమయంలో ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం పథకం అమలుపై ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న అర్హులైన జంటలకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అందాల్సిన ప్రోత్సాహకాలను జిల్లాలో ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇతర జిల్లాల్లో అమలవుతున్న ఈ పథకం పెద్దపల్లి జిల్లాలో నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ దళిత ఉద్యోగులు, కార్మికుల పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన దినేష్, ఆమెపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి జిల్లా నుంచి బదిలీ చేయాలని కమిషన్‌ను కోరారు. జిల్లాలో దళిత సంక్షేమ పథకాల అమలు, కార్పొరేషన్ రుణాల పంపిణీ, పెండింగ్ సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని కమిషన్ చైర్మన్, సభ్యులు హామీ ఇచ్చినట్లు మద్దెల దినేష్ తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు

**పెద్దపల్లి కలెక్టరేట్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సమీక్ష సమావేశం**

అగ్నిధార న్యూస్,(పెద్దపల్లి):



జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న కులవివక్ష ఘటనలు, అట్రాసిటీ కేసులు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ శనివారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించింది. కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రేణికుంట్ల ప్రవీణ్ పాల్గొని వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ, పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) రామ్‌రెడ్డి నాయక్‌తో పాటు జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో నమోదవుతున్న అట్రాసిటీ కేసుల దర్యాప్తు, బాధితులకు అందుతున్న సహాయం, సంక్షేమ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను కమిషన్ సభ్యులు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేష్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కాంపల్లి సతీష్, జిల్లా గౌరవ సలహాదారు కే. లక్ష్మణ్ తదితరులు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, పెండింగ్ అట్రాసిటీ కేసులు, ఇతర సమస్యలను కమిషన్ చైర్మన్, సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇండిబిల్లి రవీంద్ర కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చలిగంటి రామలక్ష్మి, బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద, ఆది జాంబవ అరుంధతి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటగిరి పాపయ్య, తెలంగాణ లిబరేషన్ ఫ్రంట్ అధ్యక్షుడు మార్వాడి సుదర్శన్, ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు లింగమల్ల శంకరయ్య, కొంకటి లింగమూర్తి, రాసపల్లి రవికుమార్, సీనియర్ అడ్వకేట్ బొంకూరి నవీన్, పాటకుల మహేష్, గుల్ల రాజు, బొసెల్లి మహేష్, మాజీ ఎలిగేడు ఎంపీపీ కవ్వంపల్లి దుర్గయ్య, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, డీఎస్‌పీ మాజీ జిల్లా అధ్యక్షుడు కనకం గణేష్, జనగామ స్వప్నతో పాటు వివిధ దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**ఆర్థిక సహాయం అందజేసిన బీ ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గణేష్ రావు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వంగూర్ మండల కేంద్రానికి చెందిన లట్టుపల్లి బక్కయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు, మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేశ్ రావు మరియు మాజీ సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లాగౌడ్ మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలుపుతూ అండగా ఉంటామని 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ అధ్యక్షులు బండపల్లి జంగయ్య, గ్రామ ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్, వార్డు సభ్యులు సుమన్ ,అక్కి మురళీ, నారమోని జంగయ్య, బండపల్లి శివకుమార్, లట్టుపల్లి మురళి, బాషమోని కృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎల్లికంటి మురళి, అయినాల రమేష్, దామోదర్, లట్టుపల్ నిరంజన్, లట్టుపల్లి సాయిలు, బుచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య కళాశాలలో ఆషాఢ గోరింటాకు వేడుకలు



**సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించిన విద్యార్థుల సందడి**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

ఆషాఢ మాసం సందర్భంగా గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ చైతన్య డిగ్రీ ఢ పీజీ కళాశాలలో గోరింటాకు వేడుకలను ఆదివారం సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో కళాశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

విద్యార్థినులు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ ఆషాఢ మాస ప్రత్యేకతను ఆస్వాదించారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న విద్యార్థులు జానపద గీతాలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించబడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం కూడా విద్యాసంస్థల బాధ్యతేనని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యత, పరస్పర అనుబంధం, సాంస్కృతిక విలువల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గోరింటాకు వేడుకలతో కళాశాల ప్రాంగణం కళకళలాడగా, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు.

## బండి, ఈటెల మధ్య సయోధ్య రంగంలోకి దిగిన అధిష్టానం

**హైదరబాద్:** తెలంగాణలో అధికారంలోకి రావాలని చాలా కృతనిశ్చయంతో ఉన్న బీజేపీ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇప్పటికే వేరే పార్టీల నుంచి నేతలను ఆహ్వానించాలని చెప్పిన హైకమాండ్, నేతల మధ్య విభేదాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా సీనియర్ నేతలు ఎవరికి వారుగా ఉంటున్న తీరుపై అసహనంతో ఉంది. అందుకే వారిని ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గానికి చెందిన ఈటల రాజేందర్, బండి సంజయ్ మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని చూస్తోంది. అందుకు పార్టీ దూగా ఉన్న అభయ్ పాటిల్ జోక్యం చేసుకున్నారు. ఇద్దరి నేతలతో మీటింగ్ ఏర్పాటు చేసినట్టు సమాచారం. దీనికి సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదిక అయ్యిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో అధికారంలోకి రావాలని టార్గెట్ ఫిక్స్ చేసుకున్న బీజేపీ ఆ దిశగానే వ్యూహాలను రచిస్తోంది.

## ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో యువ సంగ్రామ సదస్సుకు భారీగా బీఆర్ఎస్ నాయకులు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలో వివిధ గ్రామాల నుండి మరియు మున్సిపల్ నుండి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోనీ సరూర్ నగర్ లో మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే యువ సంగ్రామ సదస్సు నిరుద్యోగ యువతీ యువకుల మద్దతు కోసం రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బయలు దేరిన కల్వకుర్తి నిరుద్యోగ యువత. ఈ కార్యక్రమంలో, దారమోనీ గణేష్,సుశీల ఈశ్వరయ్య, కిషోర్ వట్టేపు, భీమయ్య, అనిల్, పరిశరాములు, అజయ్, ప్రభాకర్ , శేఖర్ గౌడ్, ఖాజా, కృష్ణ,యాకుబ్,కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ పుల్ల గుర్రాల కృష్ణారెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద గ్రామంలో గత వారం రోజుల క్రితం పోతుగంటి చంద్రమ్మ, అలాగే లాల్కోట యాదయ్య గౌడ్, గుండేమోని మల్లేష్ ,అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ పుల్ల గుర్రాల కృష్ణారెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి 5000 వేల చొప్పున 15 000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే సంటి వెంకటయ్య, పడకల్ లక్ష్మమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నా విషయం తెలుసుకొని పరామర్శించి ఇద్దరికి 2000 వేల రూపాయల చొప్పున 4000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గ్రామ ప్రజలు సర్పంచ్ కృష్ణారెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ పుల్లగుర్రాల కృష్ణారెడ్డి వార్డు సభ్యులు సిలువేరు బాలరాజు గౌడు కొప్పు సురేష్ కాలే సాయిలు, సైదులు గౌడ్, రాఘవేందర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

**యువజన కాంగ్రెస్ నాయకులు మేకల కురుమయ్య**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతున్నాయని యువజన కాంగ్రెస్ నాయకులు మేకల కురుమయ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందన్న బీఆర్ఎస్వీ నేతల ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని. మేకల కురుమయ్య అన్నారు. పేద ప్రజల పిల్లలు ప్రభుత్వ బడుల్లోనే చదివి అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. దేశంలోనే సర్కార్ బడుల్లో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్న చరిత్ర తెలంగాణ ప్రభుత్వానికే దక్కడం గర్వంగా ఉందని అన్నారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గురుకుల హాస్టళ్ల విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానిదే అని తెలియజేశారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను గాలికి వదిలేసి ఇప్పుడు నీతులు చెబుతున్నారని దుయ్యబట్టారు. ఇటీవల జూలై 9న అమ్రాబాద్ మండలం మన్ననూరు గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన సమయంలో ఢిల్లీలో ఉన్న అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశీకృష్ణ వెంటనే స్పందించి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులలో భరోసా కల్పించారు. ప్రజా ప్రభుత్వానికి పాఠశాలలపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే ఎమ్మెల్యే హుటాహుటిన పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థుల భోజన విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిన, ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారనే విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ ప్రభుత్వ తరగతి గదుల్లోనే ఉందన్న గొప్ప సంకల్పంతోనే విద్యాశాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తెలుసుకోకుండా బిఆర్ఎస్వీ నాయకులు టీవీలు, పేపర్లలో కనిపించాలనే ఆరాటంతో ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం తగదన్నారు. ప్రజా పాలనలో డీఎస్సీ వేసి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని యువజన కాంగ్రెస్ నాయకులు మేకల కురుమయ్య తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటా



**రామకృష్ణ కి ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్ భవండ్ల మంజుల మధు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

పార్టీ కార్యకర్తల సంక్షేమమే తమ తొలి ప్రాధాన్యమని మరోసారి చాటుతూ కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్ భావండ్ల మంజుల--మధు మానవత్వాన్ని చాటుకున్నారు. కల్వకుర్తి పట్టణంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బుష్పకుల రామకృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగింది. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ భావండ్ల మంజుల--మధు ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు రామకృష్ణను పరామర్శించి వైద్య చికిత్సకు 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయశీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వట్టేపు బాలయ్య, మంగలి బాలస్వామితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

